
నేటి దినపత్రిక
# సూర్య
17 వ వసంతంలోకి
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు
శుక్రవారం | 20 సెప్టెంబర్ 2024 | పేజీలు 8

## శ్రీవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే కాకర్ల సురేష్, ప్రవీణ దంపతులు



**జలదంకి, మేజర్‌న్యూస్ :** కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామిని ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ గురువారం దర్శించుకున్నారు. తిరుమల ఏడుకొండలపై స్వయంభుగా వెలసియున్న శ్రీవారిని ప్రత్యేక దర్శనంలో దర్శించుకుని స్వామివారికి పూజలు నిర్వహించారు. అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించారు. కాకర్ల సురేష్ వెంట ఆయన మరదలు కాకర్ల సురేఖ, కార్యాలయ ప్రతినిధులు రోశయ్య, మధు రెడ్డి తదితరులు ఉన్నారు.

### 2 నెలల్లో ములుముడి నుండి తాటిపర్తి
## రోడ్డు పూర్తి


లోపల పేజీలో

రోడ్డు పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధరరెడ్డి






# దాతృత్వం చాటుకున్న నారాయణ విద్యాసంస్థల యాజమాన్యం

- తండ్రి అడుగుజాడల్లో ఆదర్శంగా పయనిస్తున్న కుమార్తెలు సింధూర, షరణి
- వరద బాధితుల సహాయార్థం రెండు తెలుగు రాష్ట్రాలకు రూ.5 కోట్ల విరాళం
- గతంలో ఆంధ్ర సీఎం చంద్రబాబుకు రూ.2.5 కోట్ల చెక్ ఇచ్చిన మంత్రి నారాయణ కుటుంబసభ్యులు
- ప్రస్తుతం తెలంగాణా సీఎం రేవంత్‌రెడ్డికి మరో రూ.2.5 కోట్ల చెక్ అందజేసిన నారాయణ విద్యాసంస్థల యాజమాన్యం

**నెల్లూరు క్రైం, మేజర్‌న్యూస్ :** వరద బాధితులను ఆదుకోవడంలో నారాయణ విద్యాసంస్థల యాజమాన్యం తమ దాతృత్వాన్ని మరోసారి చాటుకున్నారు. తమ తండ్రి అయిన రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ అడుగుజాడల్లో కుమార్తెలు సింధూర, షరణి నడుస్తూ ఆదర్శవంతంగా నిలిచారు. ప్రకృతి వైపరీత్యానికి గురైన రెండు తెలుగు రాష్ట్రాలను తమవంతుగా ఆదుకునేందుకు రూ.5 కోట్ల భారీ విరాళం ప్రకటించి సీఎం సహాయనిధికి అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు. ఇటీవల ఏపీ సీఎం నారా చంద్రబాబునాయుడును నారాయణ విద్యాసంస్థల డైరెక్టర్లు పొంగూరు సింధూర, పొంగూరు షరణి, ప్రెసిడెంట్ కె.పునీత్ కలిశారు. తమవంతుగా విజయవాడ వరద బాధితుల కోసం రూ.2.5 కోట్ల చెక్‌ను అందజేశారు. బాధిత ప్రజలను ఆదుకునేందుకు తామెప్పుడు ముందుంటామని వారు భరోసా ఇచ్చారు. దీంతో సీఎం చంద్రబాబు నారాయణ విద్యాసంస్థల యాజమాన్యానికి అభినందించారు. అదేవిధంగా తెలంగాణా వరద బాధితుల సహాయార్థం నారాయణ విద్యాసంస్థల తరపున మరో రూ.2.5 కోట్ల రూపాయల విరాళం అందజేశారు. తెలంగాణా రాష్ట్ర సచివాలయంలో సీఎం రేవంత్‌రెడ్డిని నారాయణ విద్యా సంస్థల డైరెక్టర్లు పొంగూరు సింధూర, పొంగూరు షరణి, ప్రసిడెంట్ కె.పునీత్ తదితరులు కలిశారు. ఆ మేరకు వరద బాధితుల సహాయార్థం చెక్‌ను అందజేశారు. దీంతో సీఎం రేవంత్‌రెడ్డి నారాయణ విద్యాసంస్థల యాజమాన్యం సేవలను కొనియాడారు.

## కనువిందు చేస్తున్న డుడుమ జలపాతం



**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** ఏపీలో డుడుమ జలపాతం హొయలొలుకుతోంది. ఎత్తయిన కొండల్లోంచి 550 అడుగుల లోయలోకి జలప్రవాహం ఉరకలెత్తుతోంది. ఆ నీటి బిందువులు సందర్శకులను స్పృశించి మనసును దూదిపింజల్లా తేలియాడేలా చేస్తున్నాయి. ఈ సుందర జలపాతం ఏపీ-ఒడిశా సరిహద్దుల్లోని అల్లూరి సీతారామ రాజు జిల్లాలో ఉంది. ఇక్కడికి వెళ్లాలనుకుంటే విశాఖ నుంచి ఉదయం 5 గంటలకు బస్సు ఉంది. విశాఖ నుంచి అరకు, లమతపుట్టు మీదుగా 200కి.మీ. ప్రయాణించాలి.

## నరసింహస్వామి దర్శించుకున్న జిల్లా ఫోక్సో కోర్ట్ స్పెషల్ జడ్జి



2 లో



### పట్టపగలే..
# ఇసుక అక్రమ రవాణా !
## చోద్యం చూస్తున్న అధికారులు

**జలదంకి, మేజర్‌న్యూస్ :** పోలీస్‌స్టేషన్‌కు కూతవేటు దూరంలో లేదోటి గంగమ్మ చెరువులో పట్టా పగలే సుఖ అక్రమ రవాణా జరుగుతున్న పట్టించుకునే వారే కరువయ్యారని చెరువు ఆయకట్టుదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. 15 అడుగుల లోతులో ఇసుక తవ్వి తరలిస్తుంటే అటు ఇరిగేషన్ అధికారులు కానీ, పోలీసులు కానీ, సబ్ అధికారులు ఎవరు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై సంబంధిత అధికారులకు సమాచారం అందించినా కూడా పట్టి పట్టనట్టు వ్యవహరిస్తున్నారని రైతన్నలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ ఇసుక ఉండడం వలననే చెరువు కింద ప్రాంతంలో బోర్లలో నీళ్లు వస్తున్నాయని, ఇదే పరిస్థితిలో ఇసుక ఖాళీ అయితే 2లో

### పారదర్శకంగా ఇసుక పంపిణీకి
# ఏర్పాట్లు




జిల్లాలో ప్రజలకు సులభతరంగా, పారదర్శకంగా ఇసుకను పంపిణీ చేసేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఆనంద్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి వివరించారు.

వార్త 2వ పేజీలో

### లోకేష్ సమక్షంలో టీడీపీలో చేరిన
## 14 మంది వైసీపీ కార్పొరేటర్లు



మంత్రి లోకేష్ సమక్షంలో మంత్రి డాక్టర్ నారాయణ ఆధ్వర్యంలో నగరపాలక సంస్థ 14 మంది వైసీపీ కార్పొరేటర్లు, ఆర్యవైశ్యసంఘం రాష్ట్ర వైసీపీ అధ్యక్షుడు టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు.

వివరాలు 08లో

# రహదారి విస్తరణ పనులకు రైతులు సహకరించండి

## ఆర్డీవో మధులత



**సీతారామపురం, మేజర్‌న్యూస్ :** సీతారామపురంలో జరుగుతున్న 167/బి జాతీయ రహదారి పనులకు రైతులు సహకరించాలని ఆత్మకూరు ఆర్డీవో మధులత తెలిపారు. గురువారం సీతారాంపురం మండల పరిధిలోని పబ్బులేటి పల్లిలో జరిగిన రైతులతో ముఖాముఖి కార్యక్ర మంలో ఆర్డీవో మధులత మాట్లాడుతూ.. ఆరు వరసల జాతీయ రహదారి విస్తరణ పనులు పూర్తయితేనే ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చెందుతుందని, దీన్ని దృష్టిలో ఉంచుకొని రైతులు కాంట్రాక్టర్లకు సహకరించాలని తెలిపారు. నిజంగా భూములు కోల్పోయిన రైతులకు తక్కువ ప్రభుత్వ సాయం అందినట్లు అనిపించినట్లయితే, వెంటనే ఉన్నతాధికారులకు అర్జీ సమర్పిస్తే మళ్లీ పునః పరిశీలించి మెరుగైన నష్టపరిహారం ఇచ్చేలా చూస్తామని తెలిపారు. సకాలంలో రోడ్లు పూర్తయితే ఈ ప్రాంత ప్రజలకు ఉపాధి అవ కాశాలు, మెరుగైన రవాణా వ్యవస్థ ఏర్పడుతుందని తెలిపారు. అంతేకాకుండా గ్రీవెన్స్ అర్జీలను సైతం పరిశీలించి త్వరితగతిన సమస్యలకు పరిష్కారం చూపిస్తానని తెలిపారు. మారంరెడ్డిపల్లిలో మాన్యం భూ సమస్యను పరిశీలించారు. అనంతరం ఆరు వరుస రహదారి టర్నల్ కేంద్రాన్ని పరిశీలించి, బ్లాస్టింగ్ జరిగే ప్రదేశాన్ని పరిశీలించారు. ఆరు వరుసల రహదారి పూర్తయితే బెంగళూరు నుండి విజయవాడకు రహదారి వస్తుందని, ఈ ప్రాంతం పారిశ్రామిక అభివృ ద్ధిలో కీలక మలుపు రాబోతుందని తెలిపారు. ఈ రహదారి మరో ఆరేళ్ల తర్వాత పూర్తయి వాడుకలోకి వస్తుందని తెలిపారు. దీనిని గమనించి రైతులు కాంట్రాక్టర్లకు సహకరించాలని, ఏదైనా సమస్య ఉంటే వెంటనే తన దృష్టికి కానీ, రెవెన్యూ అధికారుల దృష్టికి సైతం తీసుకుపోవాలని తెలిపారు. అనంతరం సీతారాంపురం పరిధిలోని కస్తూర్బా బాలికల విద్య కేంద్రాన్ని పరిశీలించి విద్యార్థులతో మొక్కల నాటడం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. ప్రతి విద్యార్థిని ఒక మొక్క నాటి ఆ మొక్కను పెంచుతూ ఎప్పటికప్పుడు పరిరక్షిస్తూ మొక్క వలె సత్ప్రవర్తనతో ముందుకు ఎదగాలని కోరారు.

# నిరుద్యోగ యువత ఉజ్వల భవిత మంత్రి ఆనం ఆకాంక్ష



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** మెట్ట ప్రాంతమైన ఆత్మకూరు నియోజకవర్గంలో యువతకు ఉద్యోగావకాశలు కల్పించి ఉజ్వల భవిష్యత్తు అందించాలన్నదే స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ఆకాంక్ష అని తెలుగుదేశం నాయకులు పేర్కొన్నారు. మెగా జాబ్‌మేళా రూపకల్పనకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాదాయ, ధర్మదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి సూచనలతోగురువారం ఆత్మకూరు మున్సిపల్ కార్యాలయంలో నిరుద్యోగ యువతకు ఎంప్లాయిమెంట్ రిజిస్ట్రేషన్ సెల్ 'క్యూఆర్ కోడ్' లోగోను స్థానిక ప్రజా ప్రతినిధులు ఆవిష్కరించారు. శుక్రవారం నుంచి ఆత్మకూరు నియోజకవర్గంలో నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించేందుకు యాక్షన్ ప్లాన్ మొదలఉతుందన్నారు. క్యూఆర్ కోడ్ ద్వారా నిరుద్యోగ యువత తమ పూర్తి వివరాలను నమోదు చేసుకుంటే, భవిష్యత్తులో వారి అర్హతల మేరకు వివిధ కంపెనీల ద్వారా ఉద్యోగ అవకాశం ఉంటుందన్నారు. నిరుద్యోగ యువత వివరాలు సేకరణ పూర్తయిన పలు ప్రముఖ కంపెనీల్లో ఉద్యోగాలు కల్పిస్తూ మెగా జాబ్ మేళాకు కార్యాచరణ రూపొందించామన్నారు. ఆత్మకూరు నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్న ఆనం రామనారాయణ రెడ్డి గొప్ప సంకల్పంతో చేపట్టిన ఈ కార్యక్రమాన్ని నిరుద్యోగ యువత అందరూ సద్వినియోగం చేసుకొని ఉద్యోగ అవకాశాలు పొందాలని పిలుపునిచారు. కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు తాళ్లూరు గిరి నాయుడు, మెట్టుకూరు ధనుంజయరెడ్డి, తుమ్మల చంద్రారెడ్డి, చల్లా రవికుమార్ రెడ్డి, మండలాధ్యక్షుడు కేతా వేణుగోపాల్ రెడ్డి, సుంకర పెంచల చౌదరి, కేతా విజయభాస్కర్ రెడ్డి, పులిమి శైలజా రెడ్డి, సూరా భాస్కర్ రెడ్డి, సర్దార్, జనసేన నియోజకవర్గ ఇంచార్జ్ నలిశెట్టి శ్రీధర్, బీజెపి నాయకులు కుడుముల సుధాకర్ రెడ్డి, కరటంపాటి సుధాకర్, పలువురు తెలుగుదేశం నాయకులు, మున్సిపల్ కమీషనర్ గంగా ప్రసాద్, ఏఈ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# పారదర్శకంగా ఇసుక పంపిణీకి ఏర్పాట్లు : కలెక్టర్ ఆనంద్

**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** జిల్లాలో ప్రజలకు సులభతరంగా, పారదర్శకంగా ఇసుకను పంపిణీ చేసేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఆనంద్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి వివరించారు. గురువారం సాయంత్రం అమరావతి సచివాలయం నుంచి ఏపీ సాండ్ మేనేజ్మెంట్ సిస్టం (ఏపీ సాండ్ పోర్టల్)పై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. నెల్లూరు కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణం నుంచి కలెక్టర్, అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆనంద్ జిల్లాలో ఇసుక పంపిణీ వివరాలను సీఎంకు వివరించారు. కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఇసుకను అందిస్తున్నామని, ప్రస్తుతం 30 వేల టన్నుల ఇసుక అందుబాటులో ఉందని చెప్పారు. పోతిరెడ్డి పాలెం, సంగం, సురాయపాలెం స్టాక్ యార్డ్‌ల నుంచి ఇసుకను సరఫరా చేస్తున్నామని చెప్పారు. డీసిల్టేషన్ ప్రక్రియ కూడా చేపట్టినట్లు చెప్పారు. అక్టోబర్ 15 నుంచి పల్లిపాడు, మినగల్లు, విరువూరు, పడమటి కంభంపాడులో ఓపెన్ ఇసుక రీచ్‌లు మాన్యువల్ పర్మిషన్‌తో అందుబాటులోకి తీసుకొస్తున్నట్లు చెప్పారు. దీంతో ప్రజలకు మరింత అందుబాటులో ఇసుక లభ్యమవుతుందన్నారు.



ఇప్పటికే రూ.380 నుంచి ధర తగ్గించి రూ.350కు టన్ను ఇసుకను అందిస్తున్నట్లు తెలిపారు. స్టాక్ యార్డ్ లలో ఆలస్యం లేకుండా వాహనాలకు ఇసుకను లోడ్ చేసి పంపేలా చర్యలు చేపట్టామని సీఎంకు వివరించారు. ఇసుక అవసరమైన ప్రజలందరూ కూడా ప్రతిరోజు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు sand.ap.gov.in ఆన్‌లైన్ పోర్టల్‌లో జనరల్ కన్స్యూమర్‌గా ఇసుకను బుక్ చేసుకోవచ్చని, స్థానిక సచివాలయాల్లో కూడా ఇసుకను బుక్ చేసుకోవచ్చని చెప్పారు. ఈ అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ ఈ సందర్భంగా సూచించారు.

ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. ప్రజలకు నిబంధనలను సులభతరం చేసి ఇసుకను సరఫరా చేయడంపై కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఎక్కడా ఇసుక కొరత లేకుండా, ఆలస్యం లేకుండా ఇసుకను అందించాలన్నారు. సచివాలయాలు, ఆన్లైన్ పోర్టల్‌లో ఇసుక బుక్ చేసుకున్న వారికి స్లాట్‌ల వారీగా సమయం కేటాయించి ఎక్కడా ఆలస్యం లేకుండా ఇసుకను పంపిణీ చేయాలని సూచించారు. ఇసుక పంపిణీ విధానం పట్ల ప్రజలందరూ అభినందించేలా పని చేయాలని కలెక్టర్లకు సీఎం దిశా నిర్దేశం చేశారు. వీసీలో జేసీ కార్తీక్, మైన్స్ డిడి శ్రీనివాస్ కుమార్, డిటిసి చందర్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఈఈ రాజశేఖర్, ఆర్డీవో మలోల పాల్గొన్నారు.

# పట్టపగలే ఇసుక అక్రమ రవాణా !



(మొదటి పేజీ తరువాయి)

భూగర్భ జలాలు అడుగంటుతాయని రైతులు పేర్కొంటున్నారు. వర్షాకాలంలో పొరపాటున మనుషులు కానీ, పశువులు కానీ వెళితే బయటకి వచ్చే పరిస్థితి లేదని, నిలువునా ప్రాణాలు పోగొట్టుకోవాల్సిందేనని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే లక్షలాది రూపాయల ఇసుక అక్రమ రవాణా జరిగిందని ఇప్పటికైనా అధికారులు కళ్ళు తెరవకపోతే కావలి ఉదయగిరి రోడ్డుపై నిరసన వ్యక్తం చేయాల్సి వస్తుందని ఆయకట్టు రైతులు హెచ్చరిస్తున్నారు.

# నరసింహస్వామి దర్శించుకున్న జిల్లా ఫోక్సో కోర్ట్ స్పెషల్ జడ్జి

**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** రూరల్ మండలం నరసింహకొండలో వెలసిన వేద గిరి లక్ష్మినరసింహస్వామిని జిల్లా ఫోక్సో కోర్ట్ స్పెషల్ జడ్జి సిరిపిరెడ్డి సుమ దర్శించుకున్నారు. మొదటగా ఆలయ అర్చకులు, అధికారులు మర్యాదలతో స్వాగతం పలికిన అనంతరం విశేష పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు తీర్థ ప్రసాదం అందజేశారు. కార్యక్రమంలో అర్చక సిబ్బంది, దేవస్థాన సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యుత్ శాఖ మంత్రిని కలిసిన టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్‌ని గురువారం టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని 26 డివిజన్లలో, 18 గ్రామ పంచాయతీలలో ఓవర్ లోడ్ వల్ల కలుగుతున్న ఓల్టేజ్ సమస్యలు, విద్యుత్ అంతరాయాలను అధిగమించేందుకు 5 చోట్ల కొత్త విద్యుత్ సబ్ స్టేషన్ల నిర్మాణాలకు, కొత్త 11 కేవీ నెట్‌వర్క్, ఎల్‌టీ లైన్లు, డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటుకు అనుమతులు ఇవ్వాలని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్‌ని టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధరరెడ్డి కోరారు. నెల్లూరు రూరల్ విద్యుత్ సమస్యలపై సానుకూలంగా స్పందించి, త్వరితగతిన అనుమతులు ఇస్తామన్న మంత్రి గొట్టిపాటి రవి కుమార్ హామినిచ్చారు.

# పీహెచ్చెసీలో వైద్య సేవలను అందించాలి

## బిజెపి రాష్ట్ర యువమోర్చా ఉపాధ్యక్షులు వడ్డే శ్రీనాథ్ రెడ్డి



**జలదంకి, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన జలదంకి లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మండల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు 24 గంటలు వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలని బిజెపి రాష్ట్ర యువమోర్చా ఉపా ధ్యక్షులు వడ్డే శ్రీనాథ్‌రెడ్డి కోరారు. గురువారం మండల కేంద్రమైన జలదంకిలో వడ్డే శ్రీనాథ్‌రెడ్డి మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని లక్ష్యంతో పనిచేస్తున్నాయని కానీ జలదంకి ఆరోగ్య కేంద్రంలో వైద్య సేవలు అందించడంలో విఫలం అవుతున్నారని తెలిపారు. పగల పూట మాత్రమే డాక్టర్లు ఉంటున్నారని రాత్రి వేళల్లో డాక్టర్లు అందుబాటులో ఉండటం లేదని తెలిపారు. జిల్లా అధికారులు దీనిపై దృష్టి పెట్టి రాత్రివేళల్లో కూడా డాక్టర్లు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోండి : హెడ్స్ డైరెక్టర్

**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** ప్రతి ఒక్కరు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తద్వారా వ్యాధులను అరికట్టవచ్చుని హెడ్స్ స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ వెలగపాటి వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. గురువారం ఏఎస్ పేట లోని మోడల్ పాఠశాలలో ప్రిన్సిపల్ శ్రీ దీపు అధ్యక్షతన హెడ్స్ నిర్వాహకుడు వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలోస్వచ్ఛ హి సేవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా హెడ్స్ సంస్థ తెచ్చిన గ్లౌజులు ధరించి గార్బేగ్ సంచుల్లో చెత్తనంతా శుభ్రం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బహిరంగ మలవిసర్జన ప్రజల ఆరోగ్యానికి అత్యంత ప్రమాదకరమైన అంశం ఈగలు పురుగుల ద్వారా విసర్జిత మలము నీటిలోనికి, ఆహారములోకి చేరి తద్వారా నోటిలోనికి చేరి అంటు వ్యాధులు వ్యాపిస్తాయి. దీనివల్ల వచ్చే జబ్బులైన టైఫాయిడ్ కలరా అతి సారా కామెర్లు వ్యాధులను అరికట్టలేమని ప్రతి ఒక్కరు ఇంటిలో మరుగుదొడ్లను నిర్మించుకోవాలని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. మొక్కల పెంపకం చేయాలని కాలువలు డ్రైన్లు శుభ్రం చేసుకోవాలని వర్షపు




నీటిని నిల్వ చేసుకోగల పరిస్థితులను తెలుసుకోవాలని సూచించారు. పాఠశాల ఆవరణలో చెత్తను తొలగించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎమ్మెల్యే కాకర్ల జన్మదిన వేడుకలు




**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ఎమ్మెల్యే కాకర్ల సురేష్ జన్మదిన వేడుకలను తెదేపా మండల పార్టీ ఆధ్వర్యంలో గురువారం మండల కన్వీనరు బయ్యన్న, రాష్ట్ర మైనార్టీ సెల్ ఉపాధ్యక్షుడు షేక్ రియాజ్తో కలిసి తెదేపా నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక పంచాయతీ బస్టాండ్ సెంటర్లో భారీ కేక్ కోసి పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులకు పంచిపెట్టి సంబరాలు చేసుకున్నారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ.. ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు జీవించి భవిష్యత్తులో ఉన్నత పదవులను అధిరోహించాలని ఆకాంక్షించారు. రాజకీయ ఆరంగేటం చేసి మొదటి సారే ఎమ్మెల్యేగా ఎన్నికై కాకర్ల సురేష్ చరిత్ర సృష్టించారన్నారు. ఎమ్మెల్యేగా ఎన్నికైనప్పటి నుంచి నియోజకవర్గ ప్రజల మధ్యలో ఉంటూ సాధకబాధలు తెలుసుకుంటూ అభివృద్ధి, సంక్షేమ ఫలాలను ప్రజలకందించేందకు అహర్నిశలు శ్రమిస్తున్నారన్నారు. అలాగే టీఎన్ఎస్ఎఫ్ నియోజకవర్గ నాయకుడు చింతనబోయిన శివకృష్ణ ఆధ్వర్యంలో నాయకులు హరీష్ కొండలు, రామ్మోహన్, వినోద్, పెంచలయ్య, బాలకృష్ణలు స్థానిక ఆశ్రమంలో చిన్నారులకు భోజనం ప్యాకెట్లు, పండ్లు పంపిణీ చేశారు. అలాగే తెదేపా రాష్ట్ర కార్యదర్శి మన్నేటి వెంకటరెడ్డి ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, మన ఫౌండేషన్ సభ్యులు ఎమ్మెల్యే జన్మదినం సందర్భంగా కేక్ కోశారు. అలాగే వైద్యశాలలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు బి. నరసింహులు, నల్లిపోగు రాజా, నరసింహులు, సందాని, ఓబుల్రెడ్డి, జి.వెంకటేశ్వర్లు, సజిల్, గూడూరు వెంకటేశ్వరరావు, మాబాషా, యు.పెద్ద వెంకటయ్య, మట్ల రామయ్య, లక్ష్మయ్య, కాంతారావు, బాబు తదితరులు పాల్గొన్నారు.

### న్యాయవాది జయలక్ష్మి, వారి అనుచరుల నుండి

# మమ్ములను రక్షించాలని బాధితులు వేడుకోలు

**కావలి, మేజన్‌న్యూస్ :** కావలి బుడమ గుంట కాలనీలో వినాయక చవితి ఉత్సవాలలో భాగంగా కోలాటం వేస్తుండగా చిన్నపాటి గొడవ అక్కడ జరిగిందని దానికి న్యాయవాది జయలక్ష్మి ఆమె అనుచరులు అయిన నరేష్, ఉషారాణి, శారదలు మాపై దాడి చేసి గాయపరిచారని గాయాలతో ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందామని పోలీసులకు ఫిర్యాదులు చేసినప్పటికీ తిరిగి మా పైనే కేసులు పెట్టి మా భర్తను జైలుకు పంపించడం జరిగిందని, బాధితురాలు షేక్. సోనీ గురువారం పట్టణంలో స్థానిక జర్నలిస్ట్ క్లబ్ నందు పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేసి తమ ఆవేదన వ్యక్తపరిచింది. జయలక్ష్మి న్యాయవాది కావడంతో పోలీసులు ఆమె వైపే మొగ్గుచూస్తున్నారని, మేము ఇచ్చిన ఫిర్యాదు కూడా తీసుకో లేదని మాతో ఎవరైనా మాట్లాడడానికి వచ్చిన సహాయం చేయడానికి వచ్చిన వారిపై కూడా కేసు నమోదు చేస్తున్ననే భయంతో మా దగ్గరకు రానివ్వకుండా




భయపెడుతున్నారని తెలిపారు. తప్పులు ఉంటే మమ్మల్ని క్షమించి న్యాయవాది జయలక్ష్మి నుంచి కాపాడాలని మాప్ కేసును కూడా సమగ్ర విచారణ జరిపి తగు న్యాయం చేయాలని కోరారు.



# వినాయకుడికి ప్రత్యేక పుష్పాలంకరణ సేవలు

**బుచ్చిరెడ్డిపాలెం, మేజర్‌న్యూస్ :** బుచ్చిరెడ్డిపాలెం మండలం జొన్నవాడ గ్రామంలో వినాయక చవితి సందర్భంగా బడి వీధిలో ఏర్పాటు చేసిన వినాయకుని ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక పుష్పాలంకరణ పూజలు నిర్వహించారు ఉభయకర్తలగా గోవింద్ మాలి చంపమాలి వారి కుమార్తె అమృత వీరి సహకారంతో పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. స్థానిక భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు కార్యక్రమంలో కమిటీ సభ్యులు మద్దిశెట్టి అనిల్ కందికట్టు శివకుమార్ కందికట్టు ప్రసాద్ పాల్గొన్నారు.

## ఎస్ఐని కలిసిన జనసేన పార్టీ నాయకులు



**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** ఏఎస్ పేట ఎస్ఐ ఏ.సైదులను మండలం జనసేన పార్టీ అధ్యక్షులు సయ్యద్ అక్బర్ బాష ఆధ్వర్యంలో నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఏ.ఎస్.పేట మండల పోలీస్ స్టేషన్ ఎస్ఐ సైదులుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ చిత్రపటాన్ని బహుకరించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఏఎస్ పేట మండల నాయకులు, భాను చంద్ర, హరి, రియాజ్, వెంకట్రావు, చంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆవు స్వైర విహారం వ్యక్తికి తీవ్ర గాయాలు



**సీతారామపురం, మేజర్‌న్యూస్ :** సీతారామపురం బస్టాండ్ పరిధిలో గురువారం నాడు ఆవు స్వైర విహారం చేసి సీతారాంపురం గ్రామానికి చెందిన షేక్ ఫక్రుద్దీన్ అనే వ్యక్తిని తీవ్రంగా గాయపరిచింది. పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్యం కోసం ఆత్మకూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు సమాచారం. గ్రామానికి చెందిన కొందరు ఆవులను ఇష్టానుసారం వీధుల్లోకి వదిలేయడం చుట్టుపక్కల గ్రామాల ఆవులు సైతం సీతారాంపురంలో పెద్ద ఎత్తున వీధుల్లో సంచరిస్తున్న తో నిన్నటి వరకు మొక్కిన జనాలు, గురువారం నాడు జరిగిన ఘటన చూసి ప్రతి ఒక్కరూ భయపడుతున్నారు. దీనిపై సీతారామపురం సర్పంచ్ కొడవటి కంటి భాగ్య కుమారి మాట్లాడుతూ శుక్ర శనివారాల్లో సీతారామపురం పరిధిలో దండోరా వేయిస్తానని, రెండు రోజుల లోపల బస్టాండ్లలో సంచరిస్తున్న ఆవులు ఎవరికివారు గుర్తించి ఎవరి ఆవులను వాళ్లు తోలుకొని పోవాలని, లేని ఎడల పంచాయతీ సిబ్బంది ఆవులను పట్టించి సుదూరంలో ఉండే అటవీ ప్రాంతాల్లో వదిలేలా చూస్తానని తెలిపారు. మండల తాసిల్దార్ పోలీసు శాఖ వారికి సైతం ఈ విషయాన్ని తెలియజేస్తానని తెలిపారు. ఆవులను వీధులలో వదిన వారు పంచాయతీకి సహకరించి తమ ఆవులను ఇంటివద్దే కట్టు కోవాలని తెలిపారు.

## క్షయ నిర్మూలనకు బీసీజీ టీకా తప్పనిసరి



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** క్షయ నిర్మూలనకు అర్హులైన ప్రతి ఒక్కరు బీసీజీ టీకా తప్పనిసరిగా వేయించుకోవాలని గండిపాళెం పీహెచ్సీ ఆరోగ్య విద్యాధికారి కె.వెంకటసుబ్బయ్య, క్షయ యూనిట్ పర్యవేక్షకుడు బి.వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. మండలంలోని నేలటూరు, కృష్ణపంల్లి సచివాలయాల పరిధిలో గురువారం జరుగుతున్న అడల్ట్ బీసీజీ టీకాల పంపిణీ కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దేశంలో క్షయ వ్యాధితో చాలా మరణాలు సంభవిస్తున్నాయని, వ్యాధి ఒక సామాజిక సమస్యగా, అంటు వ్యాధిగా ప్రబలుతుందన్నారు. 18 ఏళ్లు పైబడిన షుగర్ వ్యాధిగ్రస్తులు, క్షయ వ్యాధి నయమైనవారు, క్షయ వ్యాధి చికిత్స తీసుకుంటున్న ఇంట్లోని కుటుంబ సభ్యులు, 60 ఏళ్లు పైబడిన ప్రతి ఒక్కరు టీకా వేయించుకోవాలన్నారు. ఉచితంగా టీకా అందించటం జరుగుతుందన్నారు. టీకా వల్ల ఎలాంటి దుష్పరిణామాలు ఉండవన్నారు. కార్యక్రమంలో హెల్త్ క్లీనిర్ సీహెచ్వీ జ్యోతిషరాణి, ఏఎన్ఎంలు జమీలా, షర్మిల, ఆరోగ్య సహాయకుడు చంద్రమౌళి, ఆశ శశిరేఖ తదితరులు పాల్గొన్నారు.

గ్రామ సభ నిర్వహణలో..

# డిప్యూటీ సీఎం ప్రపంచ రికార్డు సాధించడం హర్షనీయం



**కావలి, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ గ్రామ సభల నిర్వహణలో ప్రపంచ రికార్డు సాధించి అందరి ప్రశంసలు అందుకోవడం అభినందనీయమని కావలి జనసేన పార్టీ నాయకులు పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ అధ్యక్షులు అలా శ్రీనాథ్ తెలిపారు. ఈ సందర్భంగా కావలి రూరల్ మండలం చెన్నాయి పట్టపాలెం పంచాయతీ జనసేన నాయకులు గంగన్న గిరిబాబు ఆధ్వర్యంలో గురువారం టీడీపీ, బీజేపీ జనసేన నాయకులు అందరూ కలిసి కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ.. జాతీయ మీడియా అధికార ప్రతినిధి వేములపాటి అజయ్ కుమార్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని గ్రామాలు పట్టణాలకు పట్టుకొమ్మలని, గ్రామాల్లో పంచాయతీ అభివృద్ధి లక్ష్యంగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సభలు నిర్వహించడమే కాకుండా అక్కడ ప్రజలకు ఉన్న సమస్యలను తక్షణమే పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టి పరిష్కారం మార్గాన్ని చూపడంలో ప్రపంచ రికార్డును సాధించారని వారు తెలిపారు. దేశానికే పవన్ కళ్యాణ్ రోల్ మోడల్ గా నిల్చారని తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. అంతేకాకుండా మాటల్లో కాదు చేతల్లో చూపించిన మహానాయకుడు పవన్ కళ్యాణ్ అని కొనియాడారు. ఇదే స్ఫూర్తితో కార్యకర్తలు ప్రజల్లోకి వెళ్లాలని పిలుపునిచ్చారు. జనసేన బలపడుతుందని తద్వారా పార్టీకి మేలు జరుగుతుందని, పవన్ కళ్యాణ్ భవిష్యత్ తరాలకి ఆశాకిరణమని, 100 రోజుల పాలనలో కావలిలో ఎన్డీఏ కూటమి శాసనసభ్యులు కావ్యకృష్ణారెడ్డి అనేక అభివృద్ధి కార్యక్రమాలు ఐన దగదర్తి రోడ్డు తుమ్మలపెంట రోడ్డు ముసునూరు రోడ్డును అభివృద్ధిపరిచి ప్రజల మనలను పొందారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు గుంటుపల్లి కిష్టయ్య సాయి, శివకుమార్, రాంబాబు, నాయకులు ఎల్లం ప్రసాద్, చిట్టిబాబు, పెంచలయ్య, రాంబాబు, రాము, గోవింద్, బిజెపి, టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉమ్మడి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ జన్మదిన వేడుకలు



**వరికుంటపాడు, మేజర్‌న్యూస్ :** ఉదయగిరి నియోజకవర్గ ఉమ్మడి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ జన్మదిన వేడుకలను మండల కేంద్రమైన వరికుంటపాడు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టిడిపి మండల పార్టీ అధ్యక్షులు చంద్ర మధుసూదన్ రావు ఆధ్వర్యంలో ఉమ్మడి కూటమి పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేకు కటింగ్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా చంద్ర మధుసూదన్ రావు మాట్లాడుతూ.. నియోజకవర్గంలో కాకర ట్రస్ట్ ద్వారా పేదలు, బడుగుబలహీనవర్గాలకు అండగా నిలబడి సేవలందిస్తున్నారు. నియోజకవర్గ ప్రజల కష్ట సుఖాల్లో నేనున్న అనే ధైర్యం కలిగించిన గొప్ప మనసున్న మారాజు మా అధినేత ఉమ్మడి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ నిండు నూరేళ్ళు అష్టైశ్వర్యాలతో, సుఖ సంతోషాలతో, గడపాలని ఆ భగవంతుణ్ణి మనసారా కోరుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి పోలిపోయిన శ్రీకాంత్ యాదవ్, తెలుగు యువత అధ్యక్షులు ముజ్జే లక్ష్మీనారాయణ, జనసేన మండల అధ్యక్షులు రసూల్, చంద్ర ఉమామహేశ్వరరావు, నాదెండ్ల రాజా, తెల్లగొర్ల వెంకటయ్య, మద్దినేని వెంగళరావు, నాగేశ్వరరావు, పోక మహేష్, పొద మాధవరావు, నల్లగొర్ల వెంగళరావు, షేక్ పేరయ్య, సుంకర రాధాకృష్ణ, అంద్రా శివరామిరెడ్డి, గుర్రం గోపి, కొత్తలూరి మాధవ, నూనె ప్రసాద్, ఆరికొండ వెంకటరత్నం, తాతపూడి లాభాను, నందిపాటి ఆరోన్, లోకసాని ప్రసాద్, వేమూరి భాగ్యలక్ష్మి, శాంత కుమారి, అరుణ, ఉమ్మడి పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# రెండు నెలల్లో ములుముడి-తాటిపర్తి వరకు రోడ్డు పూర్తి



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో ప్రత్యేకంగా మాట్లాడి ఈ రోడ్డుకు రూ.5కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయించానని, ఒకే నియోజకవర్గం నుంచి మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలవడం అంటే ఆషామాషీ కాదు.. నన్ను ఓడించేందుకు నా ప్రత్యర్థులందరూ ఒకటై, కోట్లు కుమ్మరించినా నెల్లూరు రూరల్ ప్రజలు నన్ను గుండెల్లో పెట్టుకున్నారు.. 36వేల భారీమెజారిటీతో నెల్లూరు రూరల్ ప్రజలు నన్ను గెలిపించారని నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. 6 డివిజన్లు, 18 గ్రామాలలో ప్రతి డివిజన్, ప్రతి గ్రామంలో నాకే మెజారిటీ వచ్చింది. నాకు ఓటు వేయనివారు, నాకువ్యతిరేకంగా చేసినవాళ్లకు కూడా మీకు ఏమైనా సమస్యలు ఉంటే మీరు స్వేచ్ఛగా రండి. నా చేతిలో ఉంటే చేసేదానికి మీ కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ఎప్పుడూ సిద్ధంగా ఉంటాడు. నేడు నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని సౌత్ మోపూరు సెంటర్లో 5 కోట్ల రూపాయల నిధులతో ములుముడి – తాటిపర్తి రోడ్డుకు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. భవిష్యత్తులో అంతిమంగా కులాలకు, మతాలకు, పార్టీలకు అతీతంగా మంచి లక్ష్యంతో సాగే నియోజకవర్గంగా నెల్లూరు రూరల్ నియోజకవర్గం ఉంటుంది. ఈ నెల 22వ తేదీ నరసింహ స్వామి పాదాల చెంత దేవరపాలెం గ్రామం నుంచి నారా లోకేష్ ఆరోగ్య రక్ష కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నామని, ప్రతి గ్రామంలో కూడా నారా లోకేష్ ఆరోగ్య రక్ష వైద్య శిబిరం ఉంటుంది. ప్రజలందరూ సద్వినియోగం చేసుకోండి. ఆరోగ్యశ్రీ క్రింద రాని వ్యాధులకు స్నేహితుల, హాస్పిటల్స్ సహకారంతో ఉచితంగా వైద్యం చేయించే బాధ్యత నేను తీసుకుంటానన్నారు. నాకు ఓటు వేయనివారు, నాకువ్యతిరేకంగా చేసినవాళ్లకు కూడా మీకు ఏమైనా సమస్యలు ఉంటే మీరు స్వేచ్ఛగా రండి. నా చేతిలో ఉంటే చేసేదానికి ఎప్పుడూ సిద్ధంగా ఉంటానని ఎమ్మెల్యే తెలియజేశారు.

## మంత్రి లోకేష్‌ని కలిసిన కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** ఉండవల్లి నివాసంలో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర ఐటీ శాఖ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌ని గురువారం తెలుగుదేశం పార్టీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఘనంగా ఎమ్మెల్యే కాకర్ల పుట్టినరోజు వేడుకలు



**వరికుంటపాడు, మేజర్‌న్యూస్ :** తమండల కేంద్రమైన తూర్పు రొంపిదొడ్ల గ్రామంలో ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ జన్మదిన వేడుకలను టిడిపి నాయకులు మారినేని రామకృష్ణ, చల్లా నాగయ్య, మల్లంపాటి కొండప నాయుడు, చల్లా బ్రహ్మయ్య, చెరుకూరి ప్రభాకర్‌లు ఆధ్వర్యంలో వేడుకలనుఘనంగా నిర్వహించారు. అనంతరం కేక్ కటింగ్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా యువ నాయకులు మారినేని రామకృష్ణ మాట్లాడుతూ.. ఈ వేడుకలలో భాగంగా ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ పేరట తూర్పు రొంపిదొడ్ల గ్రామంలోని శ్రీ మానస నాగలక్ష్మి ఆలయం, శ్రీ సీతారాముల ఆలయాలలో అర్చకులచే వారి గోత్రనామా లతో ప్రత్యేక పూజలు నిర్వహించామని తెలిపారు. ఉదయగిరి శాసనసభ్యులు కాకర సురేష్ నిండు నూరేళ్ళు అష్టైశ్వర్యాలతో, సుఖ సంతోషాలతో, గడపాలని ఆ భగవంతుణ్ణి మనసారా కోరుకుంటున్నామని తెలిపారు.

## ఎస్ఐని కలిసిన టీడీపీ నాయకులు



**వరికుంటపాడు, మేజర్‌న్యూస్ :** వరికుంటపాడు మండల పోలీస్ స్టేషన్‌కు నూతనంగా వచ్చిన ఎస్ఐ ఎం.రఘునాథ్‌ను మండల పార్టీ అధ్యక్షులు చంద్ర మధుసూదన్ రావు, మండల టిడిపి నాయకులు కలిసి ఎస్ఐను మర్యాద పూర్వకంగా కలిసి శాలువతో సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు. మండలంలో శాంతిభద్రతలు కాపాడటంతోపాటు నేరాలు నియంత్రణకు చేయాలని, జిల్లాలో వరికుంటపాడు మండలాన్ని ఆదర్శంగా నిలపాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత ప్రధాన కార్యదర్శి ముజ్జే లక్ష్మీనారాయణ, మండల ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ యాదవ్, ఉమామహేశ్వరరావు, పోక మహేష్, నాదెండ్ల రాజా, నూనె ప్రసాద్, పొద మాధవరావు, నల్లగొండ్ల వెంగళరావు, తాతపూడి లాభాను, నందిపాటి ఆరోను, గుర్రం గోపి, ఆరికొండ వెంకటరత్నం, వేమూరి భాగ్యలక్ష్మి, శాంతి కుమారి, నాయకులు, కార్యకర్తల పాల్గొన్నారు.

## దేగ యోగితను అభినందించిన మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలో 13వ వార్డుకు చెందిన వైఎస్సార్సీపీ నాయకులు మెడిసిన్ పీజీ నందు రాష్ట్ర స్థాయిలో 57వ ర్యాంకును సాధించి మంచి పేరు ప్రతిష్టలు తీసుకువచ్చిన యోగితను గురువారం మాజీ శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి వారి గృహానికి వెళ్లి యోగితను శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు పట్టణ అధ్యక్షులు కేతిరెడ్డి శివకుమార్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# చిన్న పిల్లలతో బిక్షాటన చేసే వారి పైన స్పెషల్ డ్రైవ్

**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ఆదేశాల మేరకు జిల్లా బాలల సంరక్షణ విభాగం డీసీపీవో బి.సురేష్ జిల్లాలో పిల్లలతో బిక్షాటన చేసే వారి పైన స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం కోసం బి.సురేష్ అధ్యక్షతన జిల్లాలోని ఆర్టీసీ బస్టాండ్, విఆర్‌సి సెంటర్, కూరగాయల మార్కెట్, చేపల మార్కెట్, డి.కే మహిళా కాలేజ్, కలెక్టరేట్ ఎదురుగా, గాంధీ బొమ్మ కూడళ్ళలో డ్రైవ్ చేసి 6మంది పిల్లలతో బిక్షాటన చేసే వారిని గుర్తించి వారికి జిల్లా బాలల సంరక్షణ విభాగం కౌన్సిలింగ్ ఇచ్చిబిక్షాటన పిల్లల చేత చేపించడం వలన పిల్లల బాల్యం దెబ్బతింటుంది అని బిక్షటన చేపించే తల్లిదండ్రులకు చట్టంలో ఉండే శిక్షలు గురించి తెలియజేసి చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ముందు హాజరు పరిచి వారిపైన చిన్న బజార్ పోలీస్ స్టేషన్‌లో సెక్షన్ 76 జేజే యాక్ట్-2015 చట్టం ఎంప్లాయ్ చైల్డ్ బెగ్గింగ్ కింద కేసు నమోదు చేపించి చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ఆర్డర్స్ ద్వారా ముగ్గురు ఆడపిల్లలను విజయలక్ష్మి, సుప్రియ, వెంకటరమణమ్మలను బాల సదనంలో చేర్పించడం జరిగింది.ముగ్గురు పిల్లల్ని కళ్యాణి, నరసింహ, దేవేంద్రలను తల్లిదండ్రులకు



అప్పగించారు. ఈ కార్యక్రమంలో ఏంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ సిబ్బంది సతీష్, ప్రసాద్, రాంబాబు,చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్ పర్సన్ టీ.మాధవి మెంబెర్స్ నిహారిక, రాజ్యలక్ష్మి, శ్రీనివాసరావు డిసిపియు సిబ్బంది సుమలత, సమత, శైలజ, రత్నం, సుజాత ఉమెన పిఎస్ అనసూయ పాల్గొన్నారు.

# ఘనంగా కాకర్ల సురేష్ జన్మదిన వేడుకలు



**కొండాపురం, మేజర్‌న్యూస్ :** నియోజకవర్గ ఎమ్మెల్యే కాకర్ల సురేష్ జన్మదిన వేడుకలను మండల కేంద్రంలో కొండాపురంలోని స్థానిక టిడిపి కార్యాలయంలో గురువారం మండల కన్వీనర్ మామిళ్ళపల్లి ఓంకారం ఆదేశాల మేరకు మాజీ మండల ఉపాధ్యక్షుడు పోలినేని చంద్రబాబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఏ కేకుకట్ చేసి టపాసులు కాలుస్తూ సంబరాలు చేసుకున్నారు అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఉదయగిరి మెట్ట ప్రాంతంలో పుట్టి, ఈ మట్టి ఋణం తీర్చుకోవడానికి అమెరికాలో విలాసవంతమైన తన జీవితాన్ని సైతం త్యాగం చేసి.. ఉదయగిరి నియోజకవర్గం సమగ్రాభివృద్ధి కోసం అహర్నిశలు ఆలోచిస్తూ అందుకోసమే అనునిత్యం శ్రమిస్తూ ముందుకు సాగుతూ.. ఉదయగిరి నియోజకవర్గ ఎమ్మెల్యేగా మొదటి పుట్టినరోజు వేడుకలను జరుపుకుంటున్న మా యంగ్ అండ్ డైనమిక్ లీడర్ ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అలాగే కాకర్ల సురేష్ ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తూ.. అందుకు ఆ భగవంతుని ఆశీస్సులు కాకర్ల సురేష్‌కు సంపూర్ణంగా ఉండాలని ఆ దేవదేవుడు ఆయురారోగ్య అష్ట ఐశ్వర్యాలను ప్రసాదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోలినేని రమేష్ టిడిపి మండల తెలుగు యువత అధ్యక్షుడు దాసరి అశోక్ సర్పంచ్ మాచర్ల ఉపసర్పంచ్ వేముల పాటి మణికుమార్ నర్రా చెంచునాయుడు గుంటుపల్లి సుధాకర్ పొదిలి రాము లక్ష్మణ్ పాడిబండ్ల వెంకట నరసింహం తదితరులు ఉన్నారు.

# కాకుటూరు గ్రామంలో స్వచ్ఛత హి సేవ కార్యక్రమం2024

**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** విక్రమ సింహపురి విశ్వవిద్యాలయంలోని ఎన్ఎస్ఎస్ యూనిట్-4 ఆధ్వర్యంలో కాకుటూరు గ్రామపంచాయతీ పరిధిలో స్వచ్ఛత హి సేవ ప్రణాళికా కార్యక్రమంలో భాగంగా ఎన్ఎస్ఎస్ యూనిట్-4 కెమిస్ట్రీ విభాగం వాలంటీర్స్ డోర్ టు డోర్ క్యాంపెయిన్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో యూనిట్ ఫోర్ వాలంటీర్స్ గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన స్వచ్ఛత హి సేవ 2024 కార్యక్రమ ఉద్దేశాలను తెలియజేస్తూ ప్రతి ఇంటిలోని వారందరూ కూడా చుట్టుపక్కల పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకొని వారి గ్రామాన్ని వారి ఇంటిని కూడా పరిశుభ్రంగా ఉంచేటట్లు చేయాలని అలాగే ఇంకుడు గుంతలాంటివి ఉంటే వాటిని పూడ్చివేయాలని రాబోయేటువంటి వర్షాకాలంలో అంటువ్యాధులు రాకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో ఇంటింటికి వెళ్లి తెలియజేశారు.




ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ యూనిట్-4 ప్రోగ్రాం అధికారి డాక్టర్ బివి సుబ్బారెడ్డి, కెమిస్ట్రీ విభాగం విద్యార్థులు పాల్గొన్నారు.

# కాకాణి అధ్యక్షతన జిల్లా వైసీపీకి పూర్వవైభవం



**తోటపల్లి గూడూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు ఉమ్మడి జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షులుగా మాజీ

## ▶ శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఏపీ డైరీ చైర్మన్ సీనియర్ వైకాపా నేత చిల్లకూరు

మంత్రి కాకాణిగోవర్ధన్ రెడ్డినియామకంతో ఆ పార్టీకి పూర్వ వైభవం చేకూరుతుందని ఏపీ డైరీ మాజీ చైర్మన్ సీనియర్ వైకాపా నేత మాజీ మంత్రి కాకాణికిఅత్యంత సన్నిహితులు చిల్లకూరు సుధీర్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం మండలంలోని పోట్లపూడి గ్రామంలో మీడియాతో మాట్లాడారు. నూతన అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన మాజీ మంత్రి కాకాణికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. 2019 ఎన్నికల్లో నెల్లూరు జిల్లాలో అన్ని అసెంబ్లీ స్థానాలు పార్లమెంట్ స్థానాలు వైయస్సార్సీపి నిలబెట్టుకుందని గుర్తు చేశారు. ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికల వాగ్దానాల పట్ల విశ్వాసంతో ప్రజలు టిడిపిని గెలిపించారన్నారు. ఒక్క పెన్షన్ అమలు విధానం తప్ప మిగిలినవి అమలు చేయడం ప్రశ్నార్ధకమేనన్నారు. మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలో తిరిగి వైఎస్ఆర్సిపి బలం పుంజుకొని అధికారంలోకి రావడం ఖాయమన్న అభిప్రాయాన్ని సుధీర్ రెడ్డి వ్యక్తపరిచారు గత వైఎస్ఆర్సిపి పాలనలో జరిగిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు ప్రజల మనసుల్లో గూడు కట్టుకొనిఉన్నాయన్నారు.ప్రజలు వాస్తవాలు గమనిస్తున్నారని భవిష్యత్తులో వైఎస్ఆర్సిపికి ప్రజలు బ్రహ్మరథం పట్టడం ఖాయమన్నారు.

# విద్యాశాఖ సిఆర్ఎంటి శివ బాబు దాతృత్వం

**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** మండల విద్యాశాఖలో పని చేస్తున్న సిఆర్ఎంటి షేక్ శివ బాబు సమాజిక సేవ కార్యక్రమంలో భాగంగా గురువారం దాతృత్వం చాటుకున్నారు. ఈ సందర్భంగా గ్రామంలో నివసిస్తున్న వలస కూలి అయినటు వంటి నిండు గర్భిణీగా ఉన్నటు వంటి మాతమ్మ అనే ఆమెకు సోదర భావంతో సాయం



చేశారు. ఆ కుటుంబం ఆర్థిక ఇబ్బందులు చూసి మానవత్వం చూపుతూ 25 కేజీలు బియ్యం, పండ్లు, ఆర్థిక రూపంలో నాలుగు వేల రూపాయల నగదు అందజేశారు. ఈ సాయం పట్ల వలస కూలి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కాకర్ల సురేష్ జన్మదిన వేడుకలు



**సీతారామపురం, మేజర్‌న్యూస్ :** ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ జన్మదిన వేడుకలు గురువారం నాడు సీతారాంపురంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షులు కప్పా ప్రభాకర్ రాజు, మొత్తం శెట్టి చెన్నకేశవులు, వెంగళ శెట్టి వెంకటేశ్వర్లు, ఎడమ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. మండలంలోని 14 పంచాయతీలోని తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని జన్మదిన వేడుకలో పాల్గొన్నారు. తెలుగుదేశం పార్టీ నాయకులు అభిమానులు కార్యకర్తల సమక్షంలో భారీ కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాకర్ల సురేష్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు ఆయన మరిన్ని ఎన్నో ఉన్నత పదవులు అధిష్టించాలని, ఆ పార్టీ నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు భోగినేని కాశీ రావు, మనోజ్, దేవర వెంకటేశ్వర్లు, కొత్త జగదీష్, రఘు, తదితరులు పాల్గొన్నారు.

# కండలేరు నుండి చెన్నైకి త్రాగునీటి విడుదల



**రాపూరు, మేజర్‌న్యూస్ :** కండలేరు జలాశయం నుంచి గురువారం వెంకటగిరి శాసన సభ్యులు కురుగొండ్ల రామకృష్ణ,తెలుగుగంగ చీఫ్ ఇంజనీర్ రాంగోపాల్ తో కలిసి చెన్నై త్రాగు నీటి అవసరాల నిమిత్తం 1200 క్యూసెక్కుల నీటిని హెడ్ రెగ్యులేటర్ వద్ద స్విచ్ ఆన్ చేసి విడుదల చేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. డ్యాంలో ప్రస్తుతం పుష్కలంగా నీరు వుందని, త్వరలోనే 56 టీఎంసిల నీటిని నిలవ చేయబోతున్నామని తెలిపారు. నెల్లూరు, తిరుపతి జిల్లాల వ్యవసాయ, త్రాగునీటి అవసరాలను తెలుగుగంగ ప్రాజెక్టు తీరుస్తుందని తెలిపారు. వచ్చే నెల 1 నుంచి వీలున్న అన్ని చెరువులకు నీళ్ళు వదులుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాపూర్ మండల నాయకులు తిరుపతి పార్లమెంట్ అధికార ప్రతినిధి శివరామకృష్ణ నాయుడు.తిరుపతి పార్లమెంట్ వాణిజ్య విభాగ ప్రధాన కార్యదర్శి ప్రసాద్ నాయుడు,నరేష్ నాయుడు. మండల ఉప అధ్యక్షులు కాజా మొహిద్దీన్, రాపూరు పట్టణఅధ్యక్షులు ఏదోటి కోటి నాయుడు, నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొనారు.

# పోలీస్ స్టేషన్స్ పరిశీలించిన జిల్లా ఎస్పీ కృష్ణకాంత్



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు, సంగం, ఏఎస్ పేట పోలీసు స్టేషన్‌లను గురువారం జిల్లా ఎస్పీ జి.కృష్ణకాంత్ సందర్శించారు. పోలీసు స్టేషన్ల పరిసరాలను, పోలీసు స్టేషన్స్ మ్యాప్స్, చార్ట్‌లను, పరిధులు, భౌగోళిక స్థితిగతులు, రిసెప్షన్ గదిని పరిశీలించి, పచ్చదనం పెంచాలని సూచించి, స్టేషన్స్ పరిధిలో ఉన్న హైవే, నేర మరియు శాంతి భద్రతల పరిస్థితులను పరిశీలించారు.అనుమానాస్పద మరణాలు, హత్య, లైంగిక, వరకట్న వేధింపుల కేసులపై పలు సూచనలు చేశారు. అలసత్వం లేకుండా దర్యాప్తు వేగవంతం చేయాలని ఆదేశించారు. ఇసుక అక్రమ రవాణా, దొంగతనాలు అరికట్టాలని, పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీషీటర్లు, సస్పెక్ట్‌లు, పాత నేరస్తులపై నిఘా పెంచాలని ఆదేశించారు. ఏఎస్ పేట దర్గాలో ఈ నెలలో జరగనున్న గంధమహోత్సవంను ప్రశాంతంగా నిర్వ హించాలని ఆదేశించారు. హైవేపై వాహనదారులు హెల్మెట్ తప్పక ధరిం చాలని తద్వారా మరణాల రేటు దాదాపుగా తగ్గుతాయని పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక శ్రద్ధ చూపాలని, బ్లాక్ స్పాట్ లలో సైన్ బోర్డ్స్ ఏర్పాటు చేసి, ప్రజలకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. మండల పరిధిలోని గ్రామాలను సందర్శించి, ప్రజలతో మమేకమై, గ్రామం లోని సమస్యలు, ఆస్తి నేరాలు, నివారణ చర్యలు, సైబర్ మోసాల గురించి, ఇసుక అక్రమ రవాణా, రోడ్డు ప్రమాదాల గురించి, మహిళలు, బాలబాలికలపై జరిగే నేరాలు, ఇతర చట్టాలు, శిక్షలు గురించి అవగాహన కల్పించాలని ఎస్పీ సూచించారు. శిథిలావస్థలో ఉన్న వాహనాలను కోర్టు అనుమతితో వేలం వేయాలన్నారు. పోలీసు స్టేషన్ సిబ్బంది యొక్క యోగ క్షేమాలు అడిగి, ఏమైనా సమస్యలు ఉన్నాయా అని వారి యొక్క గ్రీవెన్స్‌ను అడిగి, అప్రమత్తంగా విధులు నిర్వహించాలని సూచించారు. ప్రజలకు పోలీస్ స్టేషన్లో పనిచేసే సిబ్బంది అందరూ కూడా నిబద్ధత కలిగి విధులు నిర్వర్తించాలన్నారు. ఈ సందర్భంలో ఎస్పీతో పాటు ఎస్‌బీ డీఎస్పీ శ్రీనివాసరావు, సంబంధిత పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# బెంగళూరులో ఎమ్మెల్యే కాకర్ల జన్మదిన వేడుకలు



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** బెంగళూరులోని తన నివాసంలో ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ జన్మదిన వేడుకలను టిడిపి రాష్ట్ర కార్యదర్శి మన్నేటి వెంకటరెడ్డి పలువురు టిడిపి నాయకులతో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన కేక్‌ను కట్ చేసి నాయకులకు పంపిణీ చేశారు. అనంతరం వెంకటరెడ్డి మాట్లాడుతూ.. సార్వత్రిక ఎన్నికల ముందు నుంచే కాకర్ల చారిటబుల్ ట్రస్ట్‌ను ఏర్పాటు చేసి ప్రజలకు ఉపయోగపడే ఎన్నో మంచి కార్యక్రమాలను చేసిన గొప్ప వ్యక్తి కాకర్ల సురేష్ అని అన్నారు. ప్రతినిత్యం ప్రజల మధ్య ఉంటూ ప్రజల సమస్యల పరిష్కార దిశగా ఎమ్మెల్యే కాకర్ల సురేష్ కృషి చేస్తున్నారని అన్నారు. ఉదయగిరి నియోజకవర్గం రాబోయే రోజుల లో అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందని తెలిపారు. సాగు, త్రాగునీటి కోసం శాసనసభ్యులు కాకర్ల సురేష్ ఎంతగానో కృషి చేస్తున్నారని అన్నారు. ఆయన మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని భగవంతుడు అష్ట ఐశ్వర్య ఆయురారోగ్యాలు ప్రసాదించాలని భగవంతుని ప్రార్థించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఖాజారెడ్డి, సుబ్బారెడ్డి, చంద్రారెడ్డి, గిరీష్ రెడ్డి, వంశి రెడ్డి, రామ్మోహన్ రెడ్డి, ఇర్షద్, వెంకటేశ్వర్లు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వరదబాధితులకు 'అపుస్మా' 8.43లక్షల విరాళం

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ అన్‌ఎయిడెడ్ స్కూల్ మేనేజ్‌మెంట్ (అపుస్మా) అసోసియేషన్ ఆత్మకూరు డివిజన్ నాయకులు తమవంతుగా విజయవాడ వరదబాధితుల సహాయార్థం 8,43,310రూపాయల చెక్కును అపుస్మా రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.వి.సుబ్బారెడ్డికి అందజేశారు. అపుస్మా ఆత్మకూరు డివిజన్‌పరిధిలోని సభ్యత్వ పాఠశాలల యాజమాన్యం, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు ఈమొత్తాన్ని సేకరించి తమ యూనియన్ రాష్ట్రనేతకు అందజేసి సిఎం సహాయనిధికి పంపారు. అపుస్మా రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎంవీ సుబ్బారెడ్డి, ఇసిమెంబర్ కృష్ణారెడ్డి తదితరులు ఆత్మకూరు అపుస్మా నాయకులను ప్రత్యేకంగా అభినందించారు. యూనియన్ కార్యకలాపాలు, టీచర్స్‌డే తదితర కార్యక్రమాల్లో జిల్లాలోనే ప్రథమస్థానంలో ఉండే ఆత్మకూరుటీమ్ సామాజిక సేవాకార్యక్రమాల్లో కూడా అత్యంత చొరవగా, చురుగ్గా ఉంటారు. దాంతో ఆత్మకూరుటీమ్‌ను రాష్ట్ర నాయకులు అభినందించారు. ఈ కార్యక్రమంలో అపుస్మా ఆత్మకూరు నియోజకవర్గ అధ్యక్షుడు కె.కోటేశ్వరరెడ్డి, నియోజకవర్గ గౌరవాధ్యక్షుడు టీసీ వెంకటసుబ్బయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షుడు సిహెచ్‌వి రమణారెడ్డి, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఈగా భాస్కరరెడ్డి, జిల్లా ప్రధానకార్యదర్శి ఎస్.రామ్మోహన్‌రెడ్డి, నియోజకవర్గ కార్యదర్శి మల్లికార్జునాయుడు, శాంతినికేతన్ కరస్పాండెంట్ ప్రభాకర్, కోశాధికారి వెంకటేశ్వరరెడ్డి, సభ్యులు చెన్నారెడ్డి, సురేష్‌బాబు, ఖాదర్‌వలీ తదితరులు పాల్గొన్నారు.



## ఆత్మకూరులో స్కూల్‌గేమ్స్ ప్రారంభం

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరులోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణంలో అండర్14, అండర్17 స్కూల్‌గేమ్స్‌ను గురువారం ప్రారం భించారు. మండలంలోని ఆరు ప్రభుత్వ, రెండు ప్రవేటు పాఠశాలల నుండి దాదాపు వందమంది విద్యార్థులు ఈపోటీల్లో పాల్గొన్నారు. రెండురోజులు జరిగే ఈ పోటీల్లో తొలిరోజు వాలీబాల్, ఖోఖో, చెస్, యోగ, కబడ్డి ఆటల పోటీలు నిర్వహించారు. ప్రారంభ కార్యక్రమంలో మండలాధ్యక్షుడు కేతా వేణుగోపాల్‌రెడ్డి, పట్టణ తెలుగుదేశం అధ్యక్షుడు తుమ్మల చంద్రారెడ్డి, కౌన్సిలర్ సూరా భాస్కరరెడ్డిలు పాల్గొని ప్రసంగించారు. ఆటలు, క్రీడలు బహుళప్రయోజనకరమని వారు పేర్కొన్నారు. ప్రారంభమ్యాచ్‌ను తుమ్మల చంద్రారెడ్డి వాలీబాల్‌తో చేసి ప్రారంభించారు. పాఠశాల ప్రధానోపా ధ్యాయిని అనంతలక్ష్మి, వ్యాయామ ఉపాధ్యాయుడు సురేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సిద్ధమవుతున్న పొగాకు నారుమళ్లు

**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** జిల్లాలోని మర్రిపాడు మండలం డీసీపల్లి పొగాకు బోర్డు పరిధిలోని పలు మండలాల్లో పొగాకు నారుమళ్ళను రైతులు సిద్ధం చేస్తున్నారు. 2024 -25 సంవత్సరానికి పొగాకును సాగు చేసేందుకు నారుమళ్ళను పెంచేందుకు రైతులు ఇప్పటినుంచి సిద్ధం చేసుకోక తప్పడం లేదు. ఈ నేపథ్యంలో ప్రస్తుత ఏడాది ఆశాజనకంగా పొగాకు ధరలు పలికినప్పటికీ ఎక్కువ భాగం రైతులు పొగాకు సాగు వైపు మొగ్గు చూపుతున్నారు. ఓ పక్క బోర్డు అధికారులు మాత్రం వచ్చే ఏడాది ఇంత మాత్రం ధరలు పలకవని అనుమతి ఇచ్చిన మేర రైతులు సాగు చేయాలని సూచిస్తున్నప్పటికీ నారుమళ్ళను అత్యధిక సంఖ్యలో ఏర్పాటు చేస్తూ ముందుకు వెళ్తున్నారు. రైతులు మాత్రం ధరలు పైనే ఆశలు పెట్టుకొని పొగాకు నారును పెంచేందుకు సిద్ధమై సాగు చేస్తున్నారు.

## ఆప్రాన్ పనులను పరిశీలించిన ఎస్ఈ

**అనంతసాగరం, మేజర్‌న్యూస్ :** సోమశిల ప్రాజెక్టు వద్ద జరుగుతున్న ఆప్రాన్ పనులను ప్రాజెక్ట్ ఎస్ఈ వెంకటరమణారెడ్డి పరిశీలించారు. నీటి లీకేజీ నియంత్రణ పనులపై ఆయన తౌలుత అధికారులతో సమీక్షించారు. డైవర్షన్ కెనాల్‌లో ఉన్న లీకేజీ నీటి నిల్వను పంపింగ్ చేసి వాల్ నిర్మాణ పనులను వేగవంతం చేసేలా చూడాలని ప్రాజెక్ట్ అధికారులకు ఆయన ఆదేశించారు. ఐఏబి సమావేశంలోగా వీలైనంత పనులను ముమ్మరం చేయాలన్నారు. ప్రాజెక్టు సిబ్బంది కొరతపై ఆయనను ప్రశ్నించగా 136 మంది సిబ్బంది అవసరతను ప్రతిపాదన చేసామన్నారు. వచ్చే ఏడాది ఆగస్టు కల్లా ఆప్రాన్ పనులు పూర్తి చేస్తామని సదరు కాంట్రాక్టర్ హామీ ఇచ్చారన్నారు. సిబ్బంది కొరతతో ప్రాజెక్టు వద్ద సమగ్రమైన పర్యవేక్షణ చేయలేకున్నామన్నారు. కార్యక్రమంలో ప్రాజెక్టు ఈఈ పి.దశరథ రామ్ రెడ్డి, జేఈలు రామ్మోహన్ రెడ్డి, నిఖిల్ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యతోపాటు క్రీడలు కూడా అవసరం : ఎంఈఓ

**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన మర్రిపాడులో జరుగుతు న్న మండల స్థాయి ఎస్‌జీఎఫ్ క్రీడోత్సవాలు ఎంతో ఉత్సాహంగా గురు వారంతో ముగిసాయి. ఈ క్రీడా పోటీలలో విజేతలుగా నిలిచిన 110 మంది క్రీడాకారులకు సాహో ఫౌండేషన్ ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ ధనలక్ష్మి మాట్లాడుతూ.. విద్యతో పాటు క్రీడలు కూడా విద్యార్థులకు ఎంతో అవసరం అని తెలిపారు. నిత్యం విద్యను అభ్యసించే విద్యార్థులు క్రీడలు ఆడటం వల్ల మానసిక ఉల్లాసం కలుగుతుందనే విషయం ప్రతి ఒక్కరూ గుర్తించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ క్రీడల వల్ల విద్యార్థుల మేతాశక్తి కూడా అభివృద్ధి చెందుతుందన్నారు. అనంతరం క్రీడా పోటీల నిర్వహణకు సహకరించిన అందరికీ అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మర్రిపాడు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పద్మలత, సాహో ఫౌండేషన్ సభ్యులు జొన్నా సత్యనారాయణ, ఎంఆర్‌జి కలిశెట్టి రాజేంద్ర కుమార్, ఫిజికల్ ఎడ్యుకేషన్ ఉపాధ్యాయులు, ఇతర ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛతయేసేవ కార్యక్రమాన్ని పరిశీలించిన ఎండీఓ

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు మండలం బోయలచిరువెళ్ళ గ్రామంలో గురువారం స్వచ్ఛతా హి సేవ కార్యక్రమాన్ని ఎంపిడివో ఐజాక్ ప్రవీణ్ పరిశీలించారు. స్వచ్ఛత గురించి ప్రజలకు అవగాహన కల్పించే సదస్సులో ఆయన ప్రసంగించారు. అందరూ వ్యక్తిగత, పరిసరాల పరిశు భ్రత పాటించాలని, ప్రతి ఇంట్లో మరుగుదొడ్డిని ఏర్పాటుచేసుకోవాలని, వినియోగించుకోవాలని, నివాసప్రాంతాల్లో చెత్తలేకుండా చూసుకోవాలని ఆయన సూచించారు. ప్రజల భాగస్వామ్యంతో శ్రమదానం ద్వారా నివాసాల మధ్య చెత్తను లేకుండా చూసుకోవాలన్నారు. పరిశుభ్రతకు ప్రాధాన్యత వివరించే కరపత్రాలను ఆయన ప్రజలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బొలిగర్ల వెంకటేశ్వర్లు, కార్యదర్శి, సచివాలయ సిబ్బంది, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన కమీషనర్‌ను సన్మానించిన టీడీపీ నాయకులు

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు మున్సిపల్ కమీషనర్‌గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన గంగాప్రసాద్‌ను గురువారం తెలుగుదేశం నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి అభినందించి సన్మానించారు. కమీషనర్‌ను శాలువాలు, పుష్పగుచ్ఛాలతో ఘనంగా సన్మానించి ఆత్మకూరు కమీషనర్‌గా రావడం సంతోషదాయకమని పేర్కొన్నారు. తాము కమీషనర్ విధుల నిర్వహణలో, ఆత్మకూరు మున్సిపల్ అభివృద్ధికి సంపూర్ణ సహకారం మందిస్తామని వారు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో ఆత్మకూరు పట్టణ టిడిపి అధ్యక్షుడు తుమ్మల చంద్రారెడ్డి, రాష్ట్ర తెలుగుమహిళ కార్యదర్శి పులిమి శైలజారెడ్డి, కౌన్సిలర్ సూరా భాస్కరరెడ్డి, జిల్లా తెలుగుయువత నాయకుడు పిడికిటి వెంకటేశ్వర్లునాయుడు, తెలుగుదేశం నాయకులు దాసరి మధుసూదనరావు, మాదాల మస్తాన్‌నాయుడు, దాసరి బాలకృష్ణ, తోడేటి వెంకటయ్య, గోరిపర్తి నాగభూషణమ్మ, పెళ్ళూరు సునీత, ఒంటేరు మల్లికార్జున, తదితరులు పాల్గొన్నారు.

## బ్రహ్మదేవం గ్రామంలో స్వచ్ఛతాహి సేవ

**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** బ్రహ్మదేవం గ్రామంలో గురువారం స్వచ్ఛతాహి సేవ కార్యక్రమంలో భాగంగా గ్రామపంచాయతీ పరిధిలోని అన్ని గ్రామాల్లో గ్రామ సచివాలయం అధికారులు, మండల స్థాయి అధికారులు సంయుక్తంగా ప్రతి ఇంటికి సందర్శించి అందరికీ స్వచ్ఛత ఈ సేవ కి సంబంధించిన విధానపై పూర్తి అవగాహన కలిగించడమైనది. పరిసరాలన ఎలా శుభ్రం ఉంచుకోవాలి ఇంటిన ఏ విధంగా శుభ్రంగా ఉంచుకోవాలి అనే అంశంపై అవగాహన కల్పించారు. త్రాగునీటిని శు భ్రపరచుకొనే విషయంపై తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వాసుదేవరావు, మురళీ, ధృవ, సంధ్య, కామేశ్వరి, ఉషా లక్ష్మీ, మౌనిక, చంద్ర కళ, ఉషా రాణిలు పాల్గొన్నారు.

# ఆత్మకూరులో అన్నా క్యాంటీన్‌ను ప్రారంభించిన టీడీపీ నాయకులు



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు పట్టణంలో గురువారం సాయంత్రం అన్నా క్యాంటిన్‌ను మున్సిపల్ చైర్మన్ గోపారం వెంకట రమణమ్మ, తెలుగు దేశం నాయకులు ప్రారంభించారు. మంత్రి ఆనం రామ నారాయణ రెడ్డి ప్రారంభించాల్సి ఉండగా ఆయన అనివార్యకారణాల వలన రాకపోవడంతో నియోజకవర్గ తెలుగుదేశం నాయకులు తాళ్ళురు గిరినాయుడు, మెటు కూరు ధనుంజయ రెడ్డిలు ప్రారంభించారు. అనంతరం స్థానిక తెలుగుదేశం నాయకులతో కలిసి అందరికి భోజనాలు వడ్డించారు. గతంలో తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో స్థానిక బస్టాండ్ వద్ద అన్నా క్యాంటిన్ ఉండేది. వైసీపీ ప్రభుత్వ హయాంలో రాద్దుచేశారు. తాజాగా స్థానిక శాసనసభ్యులు, రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామ నారా యణ రెడ్డి చొరవతో అన్నా క్యాంటిన్ మంజూరు కాగా గురువారం సాయంత్రం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు తుమ్మల చంద్రారెడ్డి, కేతా వేణుగోపాల్ రెడ్డి (మండలాధ్యక్షుడు), సర్దార్ (వైస్ చైర్మన్), పులిమి శైలజా రెడ్డి, సూరా భాస్కర్ రెడ్డి (కౌన్సిలర్), చల్లా రవికుమార్ రెడ్డి, సుంకర పెంచల చౌదరి, కేతా విజయ భాస్కర్ రెడ్డి,ఇందూరు వెంకట రమణా రెడ్డి, దాసరి మధుసూదనరావు, కాటంరెడ్డి నారసింహా రెడ్డి, చిట్టమూరు వెంకటేశ్వర్లురెడ్డి, మద్దినేని నారాయణ, జనసేన నేత నలిశెట్టి శ్రీధర్, బీజెపి నాయకులు కుడుముల సుధాకర్ రెడ్డి,కరటంపాటి సుధాకర్, షేక్ జిలాని బాషా, కొత్తపల్లి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి స్కూల్ గేమ్స్ ఎంపికలు

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** మండలస్థాయి స్కూల్ గేమ్స్ ఎంపికలు గండిపాళెం ఏపీఆర్ పాఠశాలలో శుక్ర, శనివారాల్లో జరుగతాయని ఎంఈవో-2 తోట శ్రీనివాసులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు మండలంలోని అన్ని జడ్పీ ఉన్నత, ప్రభుత్వ ఉన్నత పాఠశాలల ఫిజికల్ ఎడ్యుకేషన్ ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు ఆటల్లో పాల్గొనే విద్యార్థుల వివరాలు ఆన్లైన్లో నమోదు చేయాలన్నారు. మండల స్థాయిలో ఎంపికలు ముగిసిన అనంతరం నియోజకవర్గ స్థాయిలో ఎంపికలు జరుగుతాయన్నారు. వివరాలకు ఉదయగిరి మండల సమన్వయకర్త ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఫిజికల్ ఎడ్యుకేషన్ ఉపాధ్యాయుడు సురేష్ బాబును సెల్ నంబరు 9398532202 సంప్రదించాలన్నారు.

## పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని ఐసీడీఎస్ సూపర్వైజర్ తేజశ్విని పేర్కొన్నారు. పౌష్టికాహార మాసోత్సవాల్లో భాగంగా గురువారం ఉదయగిరి దళితవాడ ప్రాథమిక పాఠశాలలో గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు పౌష్టికాహార ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషక విలువలు కలిగిన ఆహారాన్ని తయారు చేసుకొనే విధానం గురించి వివరించారు. పోషకాహారం లోపిస్తే అనారోగ్యం పాలవుతారన్నారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందించే పౌష్టికాహారాన్ని క్రమం తప్పకుండా తీసుకోవాలన్నారు. మంచి పోషక విలువలు గల ఆహారాన్ని తీసుకుంటే ఆరోగ్యవంతులుగా ఉంటారన్నారు. అలాగే ఆకు, కాయ కూరలు, పండ్ల, ఇతర ఆహార పదార్థాలతో ఎలాంటి పోషక విలువలు ఉంటాయనే వివరాలను తెలిపారు. కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు చాంద్ బేగం, సంజీవ రాణి, సుజాత, ప్రధానోపాధ్యాయుడు షబ్బీర్, ఉపాధ్యాయులు రామకృష్ణారెడ్డి, నరిసంహులు, బోసు, ఆశ సలోమి తదితరులు పాల్గొన్నారు.

## మంత్రిని కలిసిన కావలి ఎమ్మెల్యే కావ్య



**కావలి, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడుని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్రతో గురువారం కావలి శాసనసభ్యులు కావ్యకృష్ణారెడ్డి విజయవాడలోనే వారి క్యాంపు కార్యాలయంలో కలిశారు. కావలి నియోజకవర్గంలోని రైతులకు సాగునీటి సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువెళ్లాగా సమస్యలను సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ మంతెన సత్యనారాయణ రాజు తదితరులు పాల్గొన్నారు.

## మండల స్థాయి స్కూల్ గేమ్స్ : ఎంఈఓ

**తోటపల్లి గూడూరు, మేజర్‌న్యూస్ :** ఈనెల 20, 21 తేదీలలో మండల స్థాయి స్కూల్ గేమ్స్ క్రీడా జట్ల ఎంపికలు జరుగుతాయి. కబడ్డీ, కోకో, వాలీబాల్, యోగ, బ్యాడ్మింటన్, చెస్, అథ్లెటిక్స్ యందు టోర్నమెంట్ కమ్ ఎంపికలు జరుగుతాయి. ఈ పోటీలు బాలురకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తోటపల్లి గూడూరు నందు, బాలికలకు కోడూరు గురుకుల పాఠశాల యందు జరుగుతాయి. ఈ పోటీలలో ఎంపికైనటువంటి క్రీడాకారులు త్వరలో జరగబోవు నియోజకవర్గస్థాయి పోటీలలో పాల్గొంటారని మండల విద్యాశాఖ అధికారి తెలియజేశారు. ఈ పోటీలను వ్యాయామ ఉపాధ్యాయులు మండల కో ఆర్డినేటర్ సుమతి, నాగరాజు శ్రీనివాసులు, జ్యోతి, మౌనిక నిర్వహిస్తారు.

## ఘనంగా కాకర్లసురేష్ జన్మదిన వేడుకలు



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఉదయగిరి నియోజకవర్గ శాసనసభ్యులు కాకర్ల సురేష్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. పార్టీ జిల్లా కార్యదర్శి చల్లా వెంకటేశ్వర్ల యాదవ్ గణపం సుదర్శన్ రెడ్డి ఆధ్వర్యంలో భారీ కేకును కోసి బాణాసంచా కాల్చి సంతోషం వ్యక్తం చేశారు. అలాగే చాకలికొండ గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో కోనల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో విద్యార్థులకు స్వీట్లు పంచి పుస్తకాలు పెన్నులు పెన్సిల్‌లను పంచి పెట్టారు. ఎన్టీఆర్ క్యాంటీన్ అన్న క్యాంటీన్లో బిజెపి నాయకులు కదిరి రంగారావు ఆధ్వర్యంలో పేదలకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలిపిన కావలి మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్

**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్‌గా కావలికి చెందిన ప్రముఖ సీనియర్ న్యాయవాది పీవీ శివప్రసాద్ రెడ్డిని గురువారం అధికారికంగా నియమించడం జరిగింది. మున్సిపల్ కమిషనర్ చాంబర్ కార్యాలయంలో కావలి మున్సిపల్ కమిషనర్ జి.శ్రావణ్‌కుమార్ ఈ నియామక పత్రాన్ని అందించడం జరిగింది. అనంతరం మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ మాట్లాడుతూ.. ఈ అవకాశం నాకు కల్పించిన కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అలాగే నా మీద నమ్మకం ఉంచి, ఈ బాధ్యత నాకు అప్పచెప్పిన ఎమ్మెల్యేకు ఎక్కడ కూడా అపకీర్తికి తావు లేకుండా మంచి సేవలు అందించి మున్సిపాలిటీకి, శాసనసభ్యులకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకొస్తానని ఈ సందర్భంగా తెలిపారు.

## తెగుళ్ల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలి



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** పంటలకు సోకే తెగుళ్ల పట్ల రైతులు అప్రమత్తంగా సకాలంలో నివారణ చర్యలు చేపట్టాలని మండల వ్యవసాయాధికారి ఆంజనేయులు నాయక్ పేర్కొన్నారు. మండలంలోని శకునాల పల్లి, కృష్ణంపల్లి రైతు సేవా కేంద్రాల పరిధిలో రైతులు సాగుచేసిన మొక్కజొన్న, సజ్జ పంటలను గురువారం పరిశీలించారు. మొక్కజొన్నలో కత్తెర పురుగు కారణంగా ఎక్కువగా నష్టం జరుగుతుందన్నారు. కత్తెర పురుగు నివారణకు వాడాల్సిన మందులను వివరాలను రైతులకు తెలిపారు. అలాగే రైతులతో మాట్లాడి సాగుచేసిన ఇతర పంటల వివరాలను తెలుసుకొని తగు సూచనలు, సలహాలిచ్చారు. రైతు సేవా కేంద్రాలను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో వీఏఏలు పాల్గొన్నారు.

## రాజకీయ కక్షతో తప్పుడు ప్రచారం



**అనంతసాగరం, మేజర్‌న్యూస్ :** పత్రికలు, మీడియా ద్వారా తనపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని టిడిపి సీనియర్ నాయకుడు నీలం అంజయ్య ఆవేదన వ్యక్తం చేశారు. అనంతసాగరం మండలం మంచాల పల్లి గ్రామంలో మురుగునీరు పారుదలపై బుధవారం రాత్రి ఘర్షణ జరిగింది. టిడిపి కార్యకర్త కిడ్నీ వ్యాధిగ్రస్తులపై వైసీపీ నాయకులు దాడి చేసి గాయపరచారన్నారు.ఈ విషయంపై వివాదం ముదరకుండా మధ్యస్థం చేసిన తనపై ఓ పత్రికలో, సోషల్ మీడియా వేదికగా తన ప్రమేయం ఉన్నట్లు ప్రచారం చేయడం జరిగిందన్నారు.వైసీపీ నాయకులు అనంతసాగరం పోలీస్ స్టేషన్లో ఆరుగురుపై ఫిర్యాదు చేస్తే తనతోపాటు మరికొందరి టిడిపి కార్యకర్తలపై ఘర్షణలో భాగస్వామ్యం ఉందని ప్రచారం చేస్తున్నారని అంజయ్య వాపోయాడు. నేటికీ తమతో వైసిపి కార్యకర్తలు కవ్వింపు చర్యలకు పాల్పడుతున్నారని తమకు ప్రాణ ముప్పు ఉందని తెలిపారు. తాము చట్టపరంగా ఎదుర్కొంటామని మండల నాయకుల దృష్టికి సమస్యను తీసుకువెళ్తామని అన్నారు.

## కార్యకర్త బాగుంటే ఆ నాయకుడు బాగుంటాడు



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి సమక్షంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ 31వ డివిజన్ ఇన్‌చార్జ్జీ టివిఎస్ కమల్ తెలుగుదేశం పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. నా దృష్టిలో కార్యకర్త బాగుంటే ఆ నాయకుడు బాగుంటాడు. ఆ పార్టీ బాగుంటుందని మనసా వాచా నమ్ముతాను. నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో పార్టీ కోసం కష్టం చేసిన ప్రతి కార్యకర్తకు అండగా ఉంటా.. భవిష్యత్తులో నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు సామజిక సేవా కార్యక్రమాలలో కూడా ముందుంటారని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జి మన్నేపల్లి రఘు, టీడీపీ నాయకులు పల్నాటి మస్తాన్ నాయుడు, ఖాదర్ బాషా, అది మహేశ్వరన్ తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ నెల్లూరు రూరల్ ఇన్‌చార్జ్ కలిసిన కార్పొరేటర్లు



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని చింతా రెడ్డిపాలెంలో ఆనం నివాసంలో భేటీ అయిన 37 వ డివిజన్ కార్పొరేటర్ బొబ్బల శ్రీనివాస్ యాదవ్, 29వ డివిజన్ కార్పొరేటర్ సత్తార్, రూరల్ నియోజకవర్గంలో ఉన్న డివిజన్ ఇంచార్జిలు, నాయకులు, బూత్ కమిటీ అధ్యక్షులు, బూత్ కమిటీ సభ్యులు, కార్యకర్తలు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు అదేవిధంగా నెల్లూరు రూరల్ మండలంలోని 18 గ్రామ పంచాయతీల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ సచివాలయ కన్వీనర్లు, మాజీ సర్పంచులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని ఆనం విజయకుమార్ రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేశారు.

# టీడీపీలో చేరిన 14 మంది వైసీపీ కార్పొరేటర్లు

- వైసీపీ ఆర్యవైశ్యసంఘం అధ్యక్షుడు ముక్కాల ద్వారకానాథ్ చేరిక
- ఉండవల్లిలో పసుపు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మంత్రి నారా లోకేష్
- కీలకంగా వ్యవహరించిన వేమిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి, పట్టాభిరామిరెడ్డి, డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్ యాదవ్
- నెల్లూరు కార్పొరేషన్‌లోని 54 డివిజన్లలో ఇప్పటివరకు టీడీపీ తీర్థం పుచ్చుకున్న 43 మంది వైసీపీ కార్పొరేటర్లు
- నెల్లూరు సిటీ నియోజకవర్గ పరిధిలో 23 మంది, రూరల్ నియోజకవర్గపరిధిలో 20 మంది కార్పొరేటర్లు చేరిక



**నెల్లూరు క్రైం, మేజర్‌న్యూస్ :** ఆంధ్ర రాష్ట్రంలోనే నెల్లూరు రాజకీయాలకు సఫరేట్ రూట్ ఉంది. సింహపురి రాజకీయ వేడి రాష్ట్రమంతా ఉంటుందనే జగమెరిగిన సత్యం.. ఈ నేపథ్యంలో నెల్లూరులో రాజకీయం రసవత్తరంగా మారింది. ఎన్నడూలేనివిధంగా నెల్లూరులో రాష్ట్రపురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ చేపడుతున్న అభివృద్ధి, కార్యకర్తలకు కల్పిస్తున్న భరోసా, ప్రజలకు ఇస్తున్న ధైర్యాన్ని చూసిన పలువురు వైసీపీ కార్పొరేటర్లు మనసు మార్చుకుంటున్నారు. నారాయణ సార్‌తోనే అభివృద్ధి జరుగుతుందని భావించి టీడీపీలో చేరేందుకు ముందుకొచ్చారు. ఈ నేపథ్యంలో గురువారం ఉదయం అమరావతిలోని ఉండవల్లి సీఎం నివాసంలో మంత్రి నారా లోకేష్ సమక్షంలో పురపాలకశాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ ఆధ్వర్యంలో నెల్లూరు నగరపాలక సంస్థ 14 మంది వైసీపీ కార్పొరేటర్లు, ఆర్యవైశ్యసంఘం రాష్ట్ర వైసీపీ అధ్యక్షుడు టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. టీడీపీలో చేరిన వారిలో 3వ వార్డు కార్పోరేటర్ సంక్రాంతి అశ్విని, 4వ వార్డు కార్పోరేటర్ పి.ప్రత్యూష, 5వ వార్డు కార్పోరేటర్ ఓ.రవిచంద్ర, 6వ వార్డు కార్పోరేటర్ ఎమ్.మస్తానమ్మ, 10వ వార్డు కార్పోరేటర్ కిన్నెర ప్రేమ్ కుమార్, 11వ వార్డు కార్పోరేటర్ గోతం అరుణ, 14వ వార్డు కార్పోరేటర్, రాష్ట్ర వైసీపీ ప్రధానకార్యదర్శి కర్తం ప్రతాప్ రెడ్డి, 15వ వార్డు కార్పోరేటర్ జి.వెంకటేశ్వర్ రెడ్డి, 16వ వార్డు కార్పోరేటర్ వి.శ్రీకాంత్ రెడ్డి, 47వ వార్డు కార్పోరేటర్ పొట్లూరు రామకృష్ణ, 48వ వార్డు కార్పోరేటర్ షేక్ ఇంతియాజ్, 49వ వార్డు కార్పోరేటర్ వి.రాజేశ్వరి, 51వ వార్డు కార్పోరేటర్ కాయల సాహిత్య, 54వ వార్డు కార్పోరేటర్ షేక్ సఫియా బేగం, కో-ఆప్షన్ మెంబర్ షేక్ జమీర్‌తో పాటు వైసీపీ ఆర్యవైశ్యసంఘం రాష్ట్ర అధ్యక్షుడు ముక్కాల ద్వారకానాథ్ ఉన్నారు. తామంతా టీడీపీలో చేరుతామని మంత్రి నారాయణను ఆశ్రయించారు. ఇందుకు సుముత వ్యక్తం చేసిన మంత్రి నారాయణ.. వారందరినీ నారా లోకేష్ సమక్షంలో పార్టీ కండువాలు కప్పి సాదరంగా టీడీపీలోకి ఆహ్వానించారు. టీడీపీ శ్రేణుల సమన్వయంతో నెల్లూరు నగరాభివృద్ధికి కృషి చేయాలని పార్టీలో చేరిన వారికి మంత్రి నారాయణ సూచించారు. అయితే ఈ చేరికలకు వేమిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి, పట్టాభిరామిరెడ్డి, డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్ యాదవ్ కీలకంగా వ్యవహరించారు. నెల్లూరు కార్పొరేషన్‌లోని 54 డివిజన్లలో ఇప్పటివరకు 42 మంది వైసీపీ కార్పొరేటర్లు, ఒకరు కో-ఆప్షన్ సభ్యుడుతో కలిపి 43 మంది టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. మొత్తంగా నెల్లూరు సిటీ నియోజకవర్గ పరిధిలో 23మంది, రూరల్ నియోజకవర్గపరిధిలో 20మంది కార్పొరేటర్లు అధికారికంగా టీడీపీలో చేరారు. కాగా ఇదిలాఉంటే మరికొంత మంది వైసీపీ శ్రేణులు పెద్దసంఖ్యలో అతిత్వరలో టీడీపీలో చేరనున్నట్లు సమాచారం. ఇదే జరిగితే నెల్లూరులో వైసీపీ భూస్థాపితం కానుందని పలువురు అంటున్నారు.



సూర్య www.suryaa.com

రిపోర్టర్స్ కావలెను

తెలుగు పత్రికా రంగంలో అందరి మన్ననలు పొంది పాఠకుల హృదయాలను దోచుకున్న నేటి దిన పత్రిక సూర్య నందు విలేకర్లుగా పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువతీ యువకుల కావలెను.

కావలసిన సెంటర్లు

నెల్లూరు జిల్లాలోని అల్లూరు, దగదర్తి, దుత్తలూరు, కొండాపురం, బుచ్చి, మనుబోలు, కొడవలూరు, కోవూరు, ఇందుకూరుపేటలలో విలేకర్లు కావలెను.

మీ పూర్తి బయోడేటాతో వారంలోపు క్రింది చిరునామాలో సంప్రదించగలరు.

సూర్య కార్యాలయం, మిలిటరీ కాలనీ, రోడ్ నెం.1,
LIC & CID ఆఫీసు ఎదురుగా, కొండాయపాలెం గేట్ సెంటర్, నెల్లూరు.
సెల్: 9000 118811


# జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుపై ప్రత్యేక దృష్టి పెట్టండి



- భూసేకరణ, నీటి వసతి, విద్యుత్ సదుపాయలు కల్పించాలి
- వేగంగా అనుమతులు ఇవ్వాలి
- పక్కాగా క్లస్టర్ డెవలప్‌మెంటు ప్రోగ్రాం అమలు
- లబ్ధిదారులకు పిఎంఈజిపి రుణాలు అందించేలా చర్యలు
- జిల్లా కలెక్టర్ ఆనంద్

**నెల్లూరు, కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుపై ప్రత్యేక దృష్టి సారించి, జిల్లా పారిశ్రామికాభివృద్ధికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఆనంద్ పేర్కొన్నారు. గురువారం ఉదయం నెల్లూరు కలెక్టరేట్‌లోని ఎస్ఆర్ శంక రన్ హాలులో జిల్లా పరిశ్రమలు, ఎగుమతుల ప్రోత్సాహక కమిటీ సమావేశం కలెక్టర్ అధ్య క్షతన జరిగింది. తొలుత గత సమావేశంలో చర్చించిన అంశాలపై తీసుకున్న చర్యలను పరిశ్రమల శాఖ జిఎం సుధాకర్ కమిటీ సభ్యుల కు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లా డుతూ.. జిల్లాలో ఏర్పాటవుతున్న పరిశ్రమలకు అన్ని అనుమతులు, భూసేకరణ, నీటివసతి, విద్యుత్ మొదలైన సదుపాయాలు వేగంగా కల్పించేందుకు అన్నిశాఖల అధికారులు కృషి చేయాలన్నారు. పరిశ్రమల ఏర్పాటుతోనే జిల్లాలో పారిశ్రామికాభివృద్ధి సాధ్యమని, ఉపాధి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని, ఈ దిశగా కమిటీ సభ్యులు పనిచేయాలని సూచించారు. పరిశ్రమల ఏర్పాటులో వున్న సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరించి జిల్లాలో పరిశ్రమల ఏర్పాటు పనులు త్వరగా మొదలయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు. నిర్దిష్ట గడువులోగా సమస్యలను పరిష్కరించాల న్నారు. పరిశ్రమల ఏర్పాటుకు వస్తున్న దరఖాస్తు లను నిబంధనల మేరకు ఆమోదించాలన్నారు. దరఖాస్తులను ఎందుకు తిరస్కరిస్తున్నారో ఆయా పరిశ్రమల నిర్వాహకులకు తెలిపి, రెక్టిఫికేషన్ చేయించి మళ్లీ ఆయా పరిశ్రమల నిర్వాహకుల చేత దరఖాస్తులు పెట్టించాలని అధికారులకు సూచించారు. క్లస్టర్ డెవలప్‌మెంటు ప్రోగ్రాంను పక్కాగా అమలు చేయాలన్నారు. లబ్ధిదారులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించి, ఆయా పథకాలను అందించి వారు మరింత ఆర్థికంగా వ్యాపారాన్ని వృద్ధి చేసుకునేందుకు సహకరించాలన్నారు. యూనిట్ల విస్తరణ, మరొక యూనిట్ స్థాపనకు పిఎంఈజిపి పథకాన్ని బ్యాంకర్లతో మాట్లాడి అందించాలని సూచించారు. అర్హులైన లబ్ధిదారులందరికి పిఎంఈజిపి పథకం వర్తించేలా లబ్ధిదారుల సర్వే చేసి ఎంతమేర రుణం అవసరమో తెలుసుకుని దరఖాస్తు చేయించాలన్నారు. రెడిమెడ్స్, గోల్డ్, ఆఫ్‌సెట్, వెబ్‌ప్రింటింగ్, నోట్‌బుక్ తయారీ క్లస్టర్ లబ్ధిదారులను ఎంపిక చేసి ఖాదీ విలేజ్ ఇండస్ట్రీయల్ బోర్డు, జిల్లా పరిశ్రమల కేంద్రం ద్వారా రుణాల మంజూరుకు చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ కార్తీక్, మున్సిపల్ కమిషనర్ సూర్య తేజ, పరిశ్రమల శాఖ జిఎం సుధాకర్, ఎపిఐఐసి డిప్యూటీ జోనల్ మేనేజర్ సురేష్, జడ్ఎం శేఖర్ రెడ్డి, లీడ్ బ్యాంకు మేనేజర్ శ్రీకాంత్ ప్రదీప్, పొల్యూషన్ కంట్రోల్‌బోర్డు ఈఈ రాజశేఖర్, ఉపాధి కల్పనా అధికారి వినయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## తిరుమల లడ్డు అపవిత్రం పై ఉన్నత స్థాయి విచారణ జరపాలని బిజేపీ డిమాండ్



**నెల్లూరు (సిటీ), మేజర్‌న్యూస్ :** కోట్లాది మంది హిందువుల ఆరాధ్య దైవం తిరుమల శ్రీవెంకటేశ్వర స్వామి లడ్డు తయారీలో వైసిపి ప్రభుత్వ హయాంలోపశువుల కళేబరాలచే ఉత్పత్తి అయ్యే కొవ్వులు కలపడం హిందూ ధర్మానికి ద్రోహం చేసినట్లేనని ఈ ఘాతుకానికి పాల్పడిన గత పాలకులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ నెల్లూరు జిల్లా జాయింట్ కలెక్టర్ కార్తీక్‌కు బీజేపీ నేతలు వినతిపత్రాన్ని అందజేశారు. బీజేపీ జాతీయ కిసాన్ మోర్చా ఉపాధ్యక్షుడు సన్నపురెడ్డి సురేష్ రెడ్డి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేసిన ప్రకటనతో స్వామివారి భక్తులవిశ్వాసాలు దెబ్బతిన్నాయని తిరుమలలో అపవిత్రం జరగడంపై కోట్లాదిమంది ఆందోళన రాష్ట్ర ప్రభుత్వంకేవలం ప్రకటనతో సరిపెట్టకుండా ఉన్నత స్థాయి దర్యాప్తు చేపట్టి కల్తీ చేసిన వారిపై కఠినమైన కేసులు నమోదు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## చంద్రబాబు ప్రకటన దిగ్భ్రాంతి కలిగించింది : మిడతల రమేష్



**నెల్లూరు (సిటీ), మేజర్‌న్యూస్ :** గత నాలుగేళ్లుగా తిరుమల తిరుపతి దేవస్థానం భక్తులకు ఇస్తున్న లడ్డూలో నాసిరకం నెయ్యి వాడుతున్నారేమోనని భక్తులు ఫిర్యాదులు చేశారని అయినా టీడీపీ స్పందించకపోవడం విచారకరమని బిజెపి నమామి గంగే రాష్ట్ర కన్వీనర్ మిడతల రమేష్ ఆవేదన వ్యక్తం చేశారు. హిందువుల మనోవిశ్వాసాలపై దెబ్బ కొట్టిన వారు ఎంతటి వారైనా వారిపై చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడునీ ఈ సందర్భంగా ఆయన కోరారు. శ్రీవారికి నిత్యం సమర్పించే ప్రసాదంలోనూ అపవిత్రత జరిగిందని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పేర్కొన్నారు. ప్రకటనకే పరిమితం కాకుండా దర్యాప్తుజరిపి కఠినమైన కేసులు నమోదు చేయాలని ఈ సందర్భంగా బీజేపీ నేతలు డిమాండ్ చేశారు. దైవం శ్రీ వెంకటేశ్వరుని సన్నిధిలో లడ్డు తయారీలో పశువుల కళేబారాల ద్వారా కొవ్వును లడ్డుల్లో కలపడాన్ని జాతి ద్రోహంగా భావించి తక్షణం దోషులపై చర్యలు చేపట్టాలని బిజెపి మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు కరణం సుభాషిని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షులు జిల్లాలో బాధ్యత కలిగిన నేతలు పలువురు పాల్గొనారు.